
క్లుప్తంగా

వేద పురుషావతారంలో జగన్నాథుడు



వేద పురుషావతారంలో దర్శనమిస్తున్న జగన్నాథుడు

భీమునిపట్నం: భీమిలిలో నిర్వహిస్తున్న జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారు వేద పురుషావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. అర్చకులు ఆర్.కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అవతారం విశిష్టతను వివరించారు.

హెల్మెట్ ధరించకుంటే ప్రాణాపాయం



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సౌజన్య

భీమునిపట్నం: ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జడ్జి డి.సౌజన్య సూచించారు. బీచ్‌రోడ్డు సమీపంలో రోడ్డు ప్రమాదాలపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొన్నారు. చాలా మంది హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీంతో వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగులుతోందని, ఇది ఎంతో బాధాకరమన్నారు. ఖచ్చితంగా హెల్మెట్ ధరిచాలని, లేకుంటే పోలీసులు కేసులు నమోదు చేస్తే భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వుంటుందన్నారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ప్రేమ పేరుతో బాలికకు వేధింపులు

పీఎం పాలెం: ప్రేమ పేరుతో ఓ బాలికను వేధించి ఆత్మహత్యకు యత్నించేలా చేసిన యువకుడిపై పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి స్థానిక సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... మారికవలసలోని జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో నివసిస్తున్న బాలిక (16) నగరంలోని ఓ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. సాయి గణేష్ అనే యువకుడు కొంత కాలంగా ప్రేమ పేరుతో బాలిక వెంటపడి వేధిస్తున్నాడు. బాలిక తిరస్కరించినా మరింతగా వేధించసాగాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 6న సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వస్తున్న సమయంలో ఆ విద్యార్థినిని స్నేహితుల సమక్షంలో బలవంతంగా చేయి పట్టుకుని లాగి అవమానపరిచాడు. ఈ సంఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక ఫినాయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి కేజీహెచ్‌కు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి



భీమిలి జెడ్సీ కనకమహాలక్ష్మికి వినతిపత్రం అందిస్తున్న తగరపువలస వర్తకులు

తగరపువలస: స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి భీమిలి రోడ్డులో డ్రైనేజీని బడా వ్యాపారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో పారిశుధ్య పనులకు ఇబ్బంది కలుగుతోందని, ఫలితంగా దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానిక వ్యాపారులు సోమవారం భీమిలి జోనల్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జెడ్సీ కనక మహలక్ష్మికి ఫిర్యాదు చేశారు. స్థానిక దేవి ఫుడ్‌కోర్టు నుంచి విడుదలయ్యే వ్యర్థాలకు రత్న జ్యూయలర్ షాపు అడ్డంగా మారిందన్నారు. దీంతో రోజుల తరబడి ఆహార, మసాలా, నూనెల వ్యర్థాలు డ్రైనేజీలో వుండిపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నామన్నారు. తక్షణమే స్పందించి టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల సమన్వయంతో తమకు న్యాయం చేయాలని కోరారు. జెడ్సీని పాట్నూరు శ్రీనివాసరావు, గుగ్గిళ్ల వెంకటేష్, శీరపు రమేష్, షేక్ జిల్లానీ, ఉమేష్ తదితరులు కలిశారు.

● చిట్టివలస సర్వే నంబర్ 24లో 36.40 ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద చెరువు ఆక్రమణకు గురవడంతోపాటు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో మూసివేయడం వల్ల దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పిట్ట సురేష్, చోడిపల్లి జయ సాయిశంకర్ తదితరులు జెడ్సీకి ఫిర్యాదు చేశారు. వీటిని సరి చేసిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

తెలుగుజాతి మరువని మహానేత రాజన్న



ఆనందపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముత్తంశెట్టి మహేష్, నాయకులు



వెల్లంకిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నగరపాలెంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో భీమిలి మండల నాయకులు



తగరపువలస అంబేద్కర్ కూడలిలో రాజన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రెండో వార్డు బైపాస్‌రోడ్డు కూడలిలో నివాళులర్పిస్తున్న నాయకులు



చిల్లపేటలో మహానేతకు నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్టివలసలో భోజనాలు పంపిణీ చేస్తున్న నాయకులు

తగరపువలస: రెండు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమంతో మరపురాని మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ భీమిలి ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా ఆనందపురం కూడలిలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో రాజన్న విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాండ్రంకి అప్పారావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, కోరాడ అప్పలస్వామి నాయుడు, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు లొడగల రమణ, చందక సూరిబాబు, డోల గౌతమి ఆనంద్, చందక సూరిబాబు, బంటుపల్లి మణిశంకరనాయుడు, కోరాడ వెంకటరమణరావు, బంక కృష్ణంనాయుడు, కలిమి గంగరాజు, ఉప్పాడ సూర్రెడ్డి, ఎర్ర అప్పలనాయుడు, కాళ్ల గౌరి, కోరాడ ముసిలినాయుడు, లెంక రాంబాబు, కోరాడ రాంబాబు, శిఁగం చిన రామారావు, కోరాడ పైడినాయుడు, రొతు వెంకటరావు, తొమురోతు సత్యం, గుసిడి వెంకటరమణ, ఉప్పాడ అప్పలరెడ్డి పాల్గొన్నారు.

● వెల్లంకిలో డాక్టర్ కె.చంద్రమౌళి, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, తోణంగి అప్పలరెడ్డి, ముత్యాలరెడ్డి, చెన్నా సత్యం, నమ్మి రమేష్, కొర్ర సూరిబాబు, గుడ్ల గణేష్, సాడి శ్రీను, కుర్రాయి శ్రీనివాసరావు, భావన రమణ, గొలగాని శ్రీను, తాడిశెట్టి శ్రీనివాసరావు, దేవరాజ్, పెసల శశి, మండే శంకర్ తదితరులు వైఎస్సార్‌విగ్రహానికి నివాళులర్పించారు.

తగరపువలస: భీమిలి మండలం టి.నగరపాలెంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్‌కు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, దాట్ల పెదబాబు, ఎలమంచిలి సూర్యనారాయణ, భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు నివాళులర్పించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కాద సూర్యనారాయణ, సమ్మిడి శ్రీనివాసరావు, మజ్జి సూరినాయుడు, లచ్చుబుగత జగదీశ్వరరావు, చెల్లూరి నగేష్, మజ్జి శ్రీనివాసరావు, పాట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, బోనిల సన్నిబాబు, చిల్ల హరి, కరుభుక్త అప్పలనారాయణ, శిరిగుడి ఈశ్వరరావు, ఇద్దిపిల్లి నరసింగరావు, కొయ్య శ్రీనివాసరెడ్డి, పూసర్ల ఎర్రయ్య, సాడి జాంబిరెడ్డి, రవ్వ ఈశ్వరరావు, దుంపల ప్రభాకర్, పల్ల అప్పారావు, అక్కరమాని రమణ, కొల్లి కోటిరెడ్డి, రాజగిరి రామచంద్రరావు, మల్లేటి హరి, తమ్మిన సీతారామ్ పాల్గొన్నారు.

● జీవీఎంసీ ఒకటో వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజన్నకు పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్లు జీవీ రమణ, ఉప్పాడ నాగేశ్వరరావు, వెంపాడ వెంకటరమణ, అక్కరమాని చినబాబు, కుంచా శివరామకృష్ణ, చింతగుంట శివ, కోండ్రు రమణ, గూడెల నాని, పీతల వెంకట అప్పారావు, కుమిలి సూర్యనారాయణ, తమ్మిన నరసింగరావు, జీరు శ్రీనివాసరెడ్డి, నమ్మి మాధవ, తమ్మిన శంకర్, దుంప సాయిరెడ్డి, బంక శ్రీను, పిల్లా త్రినాథ్, విజయసారథి, జగుపల్లి విజయ్, భాగం సుధాకర్, గిడుతూరి వెంకటరావు, నీలాపు రామిరెడ్డి, గిడుతూరి మురళి, రొక్కం శ్రీను నివాళులర్పించారు. అనంతరం ప్రధాన కూడళ్లలో అనాథలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

● జీవీఎంసీ రెండో వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, కరుణాకరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. చిల్ల సూర్యనారాయణరెడ్డి, నమ్మి భాస్కరరావు, చిల్ల బాబయ్యరెడ్డి, నీలాతి రాము, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, వంశీరెడ్డి, శీరపు నరసింహారెడ్డి, నమ్మి బంగారుబాబు, చేట్ల ఎర్రయ్య, చిల్ల గణేష్‌రెడ్డి, వాసుపల్లి నరేంద్ర, ఉప్పాడ నాని, చేట్ల కొత్తయ్యరెడ్డి పాల్గొన్నారు.

● జీరుపేటలోని జీరు వెంకటరెడ్డి కార్యాలయంలో శిల్లా సరళారాణి, చిల్ల ప్రమీల, జీరు పద్మ, చేట్ల ఢిల్లీశ్వరి, చేట్ల నరసింగరావు, పీతల రాజారావు, చిల్ల సత్యారెడ్డి తదితరులు నివాళులర్పించారు.

● చిల్లపేటలో వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తెడ్లాపు అప్పలరాజు, జీరు వేణుగోపాలరెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మద్ది మహాలక్ష్మి, ఇంజే వరలక్ష్మి, కొయ్య వెంకటలక్ష్మి, చిల్ల గోపీరెడ్డి, సరగడ శివారెడ్డి, వేముల అప్పలరెడ్డి, చిల్ల సూరినరసయ్యరెడ్డి, బూసర రాంబాబు, జీరు వెంకటఅప్పలరెడ్డి, పూతి దుర్గారెడ్డి, బోర వెంకట అప్పారావు పాల్గొన్నారు.

● సంగివలసలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అక్కరమాని మంగరాజు పేద మహిళలకు రూ.3వేలు పంపిణీ చేసి వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తామన్నారు. వైఎస్సార్ సీపీ సానుభూతిపరులని పేదల పాకలు టీడీపీ నాయకులు తొలగించడం అన్యాయమన్నారు. మరగడ అప్పారావు, సిరుగుడి ఆదినారాయణ, అముజూరి అప్పారావు, బుగత సత్యనారాయణ, చందక శ్రీను, మామిడి శివ రామకృష్ణ, చందక పైడినాయుడు, కోరాడ రామేశ్వరరావు, సీర సూరప్పడు, కర్రి శ్రీను, కొత్తపల్లి సత్యనారాయణ, గాడు అప్పలరాజు, సుంకర నారాయణరావు, బేపల గురునాయుడు, తోనంగి అప్పలనాయుడు, కిలపర్తి సత్యనారాయణ, కరిమిరెడ్డి రవి పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు కొమ్మాది జంక్షన్ వద్ద గల వైఎస్సార్ కాలనీ, ఇతర ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. జేసీఎస్ కన్వీనర్ పోతిన సురేష్, బండారు శివలక్ష్మి, చేకూరి రజని, ముచ్చు రామారావు, మానస రమణ, వారణాసి శ్రీను, బోర శ్రీను, జేఎస్ రెడ్డి, సూర్రెడ్డి, బగాది లక్ష్మణ, పోతిన శేషుబాబు, శ్రీదేవి, గాయత్రి, మోహన్‌రావు, అప్పియ్యమ్మ పాల్గొన్నారు.

● జీవీఎంసీ 7వ వార్డు మధురవాడలో ఏపీ నగరాలు కార్పొరేషన్ మాజీ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేదలకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ కుడితి రామారావు, సింహాచలం దేవస్థాన ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, కుడితి రామారావు, బంగారు ప్రకాశ్, బెల్లాపు పాపారావు, పీవీజీ అప్పారావు, పసుపులేటి గోపి, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, శ్రీదేవి, నాగోతి తాతారావు, మగ్గూరి వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా అప్పన్న, రామిరెడ్డి, ఎల్లాజీ, సూర్యనారాయణ, బగాది జగదీశ్వరరావు పాల్గొన్నారు.

పీఎం పాలెం: స్థానిక క్రికెట్ స్టేడియం సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గాదె రోశిరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గుంటుబోయిన శ్రీనివాస్ యాదవ్, పోతిన యర్రాజీ, సియాద్రి కనకరాజు, పోతిన సూరిబాబు, రాయిన సాయికుమార్, మూర్తిబాబు, వీవీ నరసింహా రావు, గాయత్రినగర్ అప్పారావు, జామి శివకుమార్, అనూష, వాండ్రాసి సూరిఅప్పారావు పాల్గొన్నారు.

భీమునిపట్నం: భీమిలిలోని మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, నాయకులు, కార్యకర్తలు పాత బస్టాండ్, చిన్నబజారు సమీపంలోని వైఎస్సార్ విగ్రహాలకు, క్యాంపు కార్యాలయంలోని వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. వాసుపల్లి ఎల్లాజీరావు సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పళ్లు, రొట్టెలు అందించారు. నాలుగో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు అక్కరమాని రామునాయుడు, జగ్గుపల్లి ప్రసాద్, వాసుపల్లి కొండబాబు, పాసి స్వర్ణలత, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, కోండ్రు రామసూరప్పడు, రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, బాకి రమణారెడ్డి, అనపర్తి సూర్యప్రకాశ్, చెల్లూరి గౌరినాయుడు, మైలిపల్లి లక్ష్మణరావు, కర్రోతు నాగేంద్ర, చీకటి ఊర్మిళ, గొరపల్లి సన్యాసిరావు, బోర నాగరాజు, గేదెల సత్యనారాయణ, బర్రి రాజు పాల్గొన్నారు.

కొమ్మాది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడలో గల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహానేత చిత్రపటానికి కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు నివాళులర్పించారు. బోర రామకృష్ణ, మేరుగు చిన్నారావు, సాడి రమణ, ఎరుసు అప్పలకొండ రెడ్డి, జగన్నాథ శ్రీనివాస్, మైలపల్లి పైడిరాజు, వాండ్రాసి సన్యాసిరావు, వేముల ఈశ్వర్‌రెడ్డి, దుంప సత్యం, గుడ్ల కొండబాబు, వాసుపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

● జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, అల్లాడ ఉమామహేశ్వరరావు, నొడగల రాంబాబు, లొడగల రామ్మోహన్, దువ్వి వాసు, చిల్లా శ్రీనివాసరెడ్డి, మాదు బుజ్జి, చెన్నా ఎల్లయ్య నివాళులర్పించారు.



భీమిలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముత్తంశెట్టి మహేష్, నాయకులు




వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, నాయకులు



సాగర్‌నగర్ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పద్మనాభంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మధురవాడలో రాజన్న ఫొటోతో తయారు చేసిన కేక్



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ హనుమంతురావు, నాయకులు



పేదలకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న ఏపీ నగరాలు కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, తదితరులు



క్రికెట్ స్టేడియం సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పీజీఆర్‌ఎస్‌కు భారీగా అర్జీలు

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్ – 2 కార్యాలయంలో జెడ్సీ శైలజావల్లి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ)కు ఎన్నడూ లేనంతగా 32 అర్జీలు వచ్చాయి. జీవీఎంసీ 5, 6, 7, 8 వార్డుల పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగానికి 3, ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్స్‌కు 15, నీటి సరఫరాకు 4, రెవెన్యూ 1, యూసీడీ 3, పబ్లిక్ హెల్త్ 3, యూజీడీ 1, విద్యుత్ సమస్యలపై రెండు ఫిర్యాదులు వచ్చాయి. వినతులు స్వీకరించిన తర్వాత జెడ్సీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అయితే రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు అన్ని వార్డు సచివాలయాల్లో పీజీఆర్‌ఎస్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించాలని, సమస్యలు పరిష్కరించాలని జెడ్సీ ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులకు ఫోన్ చేసినా పరిష్కారం కాకపోతే జోనల్ కార్యాలయానికి రావాలని చెప్పినా... భారీగా అర్జీదారులు రావడం విశేషం.



మధురవాడలో వినతులు స్వీకరిస్తున్న జెడ్సీ శైలజావల్లి

పీజీఆర్‌ఎస్ వినతుల పరిష్కారానికి చర్యలు

భీమునిపట్నం: భీమిలి జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్‌ఎస్)కు తొమ్మిది వినతులు వచ్చాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఏడు వినతులు, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ విభాగాలకు ఒక్కొక్క వినతి వచ్చింది. వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జెడ్సీ తెలిపారు.

గోస్తనీ నది తీరంలో ఆక్రమణలపై ఫిర్యాదు



జాతీయ రహదారి వంతెన కింద ఆక్రమించిన స్థలం



గోస్తనీనది తీరంలో ఇటుక బట్టీలు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు తగరపువలస సర్వే నంబర్ 11/11సి పక్కన గోస్తనీనది తీరంలో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ వానపల్లి సత్యనారాయణ అనే వ్యక్తి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో ఫిర్యాదు చేశారు. స్థానికులైన కొందరు ఐదేళ్లుగా నదీ ప్రవాహాన్ని మార్చి రాళ్లు, మట్టితో ఆక్రమించారన్నారు. దీనివల్ల వేసవిలో భీమిలి జోన్‌లోని నాలుగు వార్డులకు తాగునీటి సమస్య ఏర్పడుతోందని, వరదల సమయంలో నీరు గ్రామాల్లో ప్రవహిస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నదీతీర ప్రాంతాన్ని సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని, పూర్వం వలే నది ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదును భీమిలి తహసీల్దార్ కార్యాలయానికి వెంటనే బదిలీ చేసి విచారణ జరిపించాలని కలెక్టర్ ఆదేశించినట్టు ఫిర్యాదుదారుడు తెలిపారు.

పచ్చ గడ్డితో అధిక పాల ఉత్పత్తి



మాట్లాడుతున్న పశు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్

పద్మనాభం: పాడి పశువులకు పచ్చ గడ్డి వేయడం వల్ల అధిక పాల ఉత్పత్తి సాధించవచ్చని పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్ర శేఖర్ అన్నారు. మండలంలోని కోరాడ రైతు భరోసా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. ఏక వార్షిక పశుగ్రాసాలు జొన్నలు, మొక్కజొన్న, బొబ్బర్లు, బహు వార్షిక పశుగ్రాసాలు పారా, నేపియర్ వంటి పచ్చ గడ్డిని పాడి పశువులకు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయన్నారు. సకాలంలో ఎదకు వస్తాయన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సుజాత పాల్గొన్నారు.

తగరపువలస: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆనందపురం మండలం కొంత్యాంలో ఆ శాఖ ఉప సంచాలకుడు డాక్టర్ చంద్రశేఖర్ పాడిరైతులకు అవగాహన కల్పించారు. పశుగ్రాసం రకాలు, వినియోగం వల్ల కలిగే లాభాలు వివరించారు. పశుగ్రాసం పెంపకం వల్ల రైతులకు అదనపు మేత ఖర్చు తగ్గి పాల దిగుబడి పెరుగుతుందన్నారు. 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు కొంత్యాం పశువైద్యశాల, రైతు భరోసా కేంద్రాల్లో లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.కన్నంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల విద్యకు సహకరించాలి

తగరపువలస: పాఠశాల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని భీమిలి ఎంఈవో శివరాణి కోరారు. జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటో వార్డు బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలన్నారు. ఇంటి వద్ద చదివించడం, రాయించడం చేయాలన్నారు. అనంతరం 'బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు బలోపేతానికి రాష్ట్రవ్యాప్త ఆందోళన

మధురవాడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 1996లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర విభజన తర్వాత నిర్వీర్యం చేశారని, దానిని బలోపేతం చేయించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నామని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ చెప్పారు. కొమ్మాది జంక్షన్ వద్ద గల ఫంక్షన్ హాలులో మధురవాడ ప్రాంత తాపీ మేస్త్రీలు, లేబర్ కాంట్రాక్టర్లు సీఐటీయూకి అనుబంధంగా సోమవారం ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వెల్ఫేర్ బోర్డు బలోపేతం చేస్తామని టీడీపీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం ఈ నెల 10న డిమాండ్స్ డే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్మికులు సంఘాల్లో చేరి సంఘటితమైతే హక్కులు సాధించుకోవచ్చన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. సీఐటీయూ మధురవాడ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు డి.కొండమ్మ, పి.రాజ్‌కుమార్, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.అప్పలరాజు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.అప్పన్న, టి.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బి.రమణ, జి.భాస్కరరావు, ఎస్.ఈశ్వరరావు, కె.ప్రసాద్‌బాబు ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్